




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
మార్చి 08,2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- చందానగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం
- 40 మంది మహిళలకు పురస్కారాలు

చందానగర్: చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, ఆర్థిక స్వావలంబన సాధనే లక్ష్యంగా ఆడబిడ్డలు కష్టపడాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం చందానగర్‌లో అంతర్జాతీయ

## కొత్తగా ఆలోచించే వారి కోసం

# క్రియేటివ్ సిటీ

- త్వరలో అమరావతి వేదికగా గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు
- సాంకేతికతతో భారత్‌కు రివర్స్ మైగ్రేషన్ తప్పదని సీఎం వెల్లడి
- దక్షిణాదిలో తగ్గుతున్న జననాల రేటును పెంచేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- భారతీయులు.. ప్రపంచంలో గ్లోబల్ లీడర్లు
- రివర్స్ మైగ్రేషన్.. నిపుణులు తిరిగి ఇండియాకు

'విభిన్నంగా ఆలోచించే వారి కోసం, సృజనాత్మకతకు పెద్దపీట వేసే మేధావుల కోసం అమరావతిలో అత్యాధునికమైన 'క్రియేటివ్ సిటీ'ని నిర్మిస్తున్నాం. కేవలం పరిపాలనా నగరంగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు వేదికగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్-2026' సదస్సులో పాల్గొన్న ఆయన, తన ప్రసంగంలో అమరావతి అభివృద్ధికి సంబంధించి కీలక విషయాలను ప్రపంచ దేశాల ప్రతినిధులతో పంచుకున్నారు. అమరావతిలో కేవలం భవనాలు మాత్రమే





## కర్ణుడు కాదు కుంభకర్ణుడు, మహాక్రూరుడు

- పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి కర్ణుడే అయితే రైతుబంధు ఎందుకు వేయడం లేదని ప్రశ్న
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చుతున్నారన్న హరీశ్ రావు


తాను కర్ణుడిలాంటి వాడినన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. చొప్పదండి నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కర్ణుడు కాదని, కుంభకర్ణుడని ఎద్దేవా చేశారు. తనను తాను కర్ణుడితో పోల్చుకుంటున్న ముఖ్యమంత్రి మహాక్రూరుడు అని మండిపడ్డారు. కర్ణుడు మాటతప్పని వాడని,

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్రపతిని అవమానించడం సిగ్గుచేటు

- బెంగాల్ ప్రభుత్వం అన్ని హద్దులూ అతిక్రమించింది
- ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

న్యూఢిల్లీ :రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అవమానించడం నిజంగా సిగ్గుచేటు అని ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. గతంలో



2లో

## గణపతి కూడా లొంగిపోవాలి..

# ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తాం

**ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలి -సీఎం రేవంత్ రెడ్డి**





- 130 మంది మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు చాలా కృషిచేశారు
- లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తున్నాం
- శాంతియుత మార్గాలతోనే ఎలాంటి సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో 130 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. దశాబ్దాలుగా అడవిని నమ్ముకుని పోరాటం చేస్తున్న కీలక నేతలు సైతం ప్రజాస్వామ్య మార్గాన్ని ఎంచుకోవడం రాష్ట్రంలో శాంతి స్థాపనకు కొత్త ఊపిరి పోసింది. ప్లాటూన్-1, వంటి ప్రధాన విభాగాలకు చెందిన ఈ మావోయిస్టుల లొంగుబాటు వెనుక పోలీసు ఉన్నతాధికారుల దీర్ఘకాలిక శ్రమ, ప్రభుత్వ పునరావాస విధానాలపై ఉన్న నమ్మకం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ భారీ లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు మొత్తం 124 అత్యాధునిక తుపాకులను వారు పోలీసులకు అప్పగించారు. వీటిలో ఒక రైఫిల్‌తో పాటు, రైఫిళ్లు, రైఫిళ్లు, , 18 .303

- మిగతా 2వ పేజీలో



2లో

## యుద్ధ కల్లోలం...

- విమానాశ్రయాలపై దాడులు
- మంటల్లో టెహ్రాన్ విమానాశ్రయం
- 16 విమానాలు ధ్వంసం: ఇజ్రాయెల్
- దుబాయ్ ఎయిర్‌పోర్టుపై ఇరాన్ దాడులు
- ఇరాక్‌లో సైనిక విమానాశ్రయంపై కూడా
- మీపై దాడులు చేసినందుకు క్షమించండి
- గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుని విజ్ఞప్తి
- ఇది ఇరాన్ ఓటమి ప్రకటనే: ట్రంప్
- హార్ముజ్ వద్ద మీకోసం వెయిటింగ్
- అమెరికా సేనలను కవ్వించిన ఐఆర్‌జీసీ
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం
- నబిషిట్ వద్ద 47 మంది దుర్మరణం

## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది: లోకేశ్

- ప్రజలను వంచించడానికే ఆ హామీ అన్న లోకేశ్
- ప్రతి నెల రూ. 100 కోట్ల ముడుపులు అందాయని ట్వీట్
- రూ. 3,500 కోట్ల లాండరింగ్ జరిగిందన్న లోకేశ్



## ఇక మీపై దాడులు చేయబోం, క్షమించండి

- గల్ఫ్ దేశాలకు సారీ చెప్పిన ఇరాన్ ప్రెసిడెంట్
- ఎనిమిదో రోజుకు చేరుకున్న యుద్ధం
- ఇప్పటి వరకు చేసిన దాడికి 'సారీ' అన్న పెజెష్కియాన్
- గల్ఫ్ దేశాలపై ఇక దాడులు చేయబోమన్న అధ్యక్షుడు
- పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం ప్రతిదాడి చేస్తామని హెచ్చరిక



2లో



మిగతా 2లో

## ట్రిపుల్ టైటిల్ వేటలో..

- నేడు టి20 వరల్డ్ కప్ ఫైనల్
- న్యూజిలాండ్‌తో భారత్ ఢీ
- జోరు మీదున్న టీమిండియా ఆత్మవిశ్వాసంతో కివీస్
- రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రసారం

భారత జట్టు 2024 టి20 ప్రపంచ కప్‌లో విజేతగా నిలిచిన తర్వాత ఇప్పటి వరకు 49 మ్యాచ్‌లు ఆడితే 40 గెలిచింది. 2023 ఆగస్టు నుంచి మన టీమ్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. జట్టులో పలు మార్పులు చేసుకున్నా, ఆఖరి క్షణాల్లో ఆటగాళ్లను చేర్చినా ఫలితాల్లో మాత్రం తేడా రాలేదు. ఎలాంటి నిర్ణయం, వ్యూహమైనా అద్భుతంగా పని చేశాయి. ఇలాంటి విజయాల తర్వాత, ఇంత బలమైన జట్టుకు ఇప్పుడు వరల్డ్ కప్ గెలిచేందుకు అన్ని రకాలుగా అర్హత ఉంది. కానీ అనిశ్చితికి మారుపేరైన టి20 క్రికెట్‌లో కొన్ని అనూహ్య క్షణాలు కూడా రాత మారుస్తాయి. అలాంటివి అధిగమించి టీమిండియా మూడోసారి, వరుసగా రెండోసారి వరల్డ్ కప్‌ను సొంతం చేసుకొని కొత్త చరిత్ర సృష్టించగలదా?




## నీలిమ హాస్పిటల్ జోడిమెట్ల వారి ఆధ్వర్యంలో నేడు తాజ్ పూర్ లో ఉచిత వైద్య శిబిరం

### - ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి- సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర నీలిమ హాస్పిటల్ (జోడిమెట్ల) వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ తెలిపారు ఈ ఉచిత క్యాంపులో పాల్గొన్న వారికి డిస్కౌంట్ కార్డులు అందజేస్తారని తెలిపారు. ఈ డిస్కౌంట్ కార్డుల ద్వారా హాస్పిటల్లోని సదుపాయాలలో 50% వరకు డిస్కౌంట్ ఇస్తారని మరియు మెడిసిన్ పైన 30% వరకు డిస్కౌంట్ పొందగలుగుతారని తెలిపారు ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది: లోకేశ్

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక అసలు కథ వేరే ఉందని, ఆ హామీ కేవలం ప్రజలను వంచించడానికేనని లోకేశ్ ఆరోపించారు. ఒక ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని ఆధారంగా చేసుకుని, గత ఐదేళ్లలో జరిగిన అవినీతి చిట్టాను ఆయన బయటపెట్టారు. ఈ మేరకు జాతీయ మీడియాలో వచ్చిన కథనాల క్లిప్పింగ్ లను కూడా లోకేశ్ తన ట్వీట్ లో పంచుకున్నారు. మద్యం వ్యాపారం ద్వారా ప్రతి నెలా సుమారు వంద కోట్ల రూపాయల మేర ముడుపులు అందాయని, మొత్తంగా 3,500 కోట్ల రూపాయల మేర మనీ లాండరింగ్ జరిగిందని లోకేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే 1,048 కోట్ల రూపాయల నగదు లావాదేవీల జాడను వెలికితీసిందని గుర్తుచేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి హోదాలో జగన్ మద్య నిషేధం గురించి ప్రసంగాలు చేస్తుంటే, మరోవైపు ఆయన అనుచరులు అక్రమ మద్యం ద్వారా వేల కోట్లు గడించారని మండిపడ్డారు. ఈ క్రమంలో వేలాది పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలకు ఈ దోపిడీపై సమాధానం చెబుతారా? లేక మౌనంగా ఉండిపోతారా? అంటూ జగన్‌కు లోకేశ్ సూటి ప్రశ్న సంధించారు.

## చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

మహిళాదినోత్సవాన్ని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పలువురు మాజీ కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో పురుషాధిక్యత అడుగడుగునా ఉందన్నారు. రాజకీయాలు కూడా దానికి అతీతం కాదన్నారు. పోటీ ప్రపంచంలో మహిళలు నిలదొక్కుకోవాలంటే రెట్టింపు ప్రయత్నం చేయక తప్పదన్నారు. అమ్మాయిలు తమ కాళ్ల మీద తాము నిలబడి ఆర్థిక స్వాతంత్ర్యం సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తనకు కూడా కూతురు ఉందని గుర్తు చేస్తూ, యువతకు ఆయన కీలక సూచనలు చేశారు. ఆర్థికంగా ఎవరి మీదా ఆధారపడకుండా, సొంతంగా ఉద్యోగం లేదా వ్యాపారం చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలిచే స్థాయికి ఎదిగినప్పుడే సమాజంలో గౌరవం, గుర్తింపుతో పాటు మహిళలకు నిజమైన స్వేచ్ఛ లభిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మహిళా రిజర్వేషన్లు అమలులోకి రానున్న నేపథ్యంలో విద్యావంతులు, సామాజిక స్థితిగతులపై అవగాహన ఉన్న మహిళలు రాజకీయాల్లోకి రావాలని సూచించారు.

## ఇక మీపై దాడులు చేయబోం, క్షమించండి

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం కొనసాగుతున్న సమయంలో, గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఆస్తులపై బాంబు దాడులు చేస్తోంది. తమ దేశంపై దాడులు చేస్తే ప్రతిదాడి చేస్తామని గల్ఫ్ దేశాలు కూడా ఇరాన్‌ను హెచ్చరించాయి. ఇలాంటి తరుణంలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ ప్రజలను ఉద్దేశించి అధ్యక్షుడు ఒక టీవీ ఛానల్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై ఇక ఎలాంటి దాడులు జరగబోవని పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. అయితే పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం స్పందించే హక్కు ఉందని స్పష్టం చేశారు. "ఇరాన్ దాడికి గురైన పొరుగు దేశాలకు నా తరఫున, ఇరాన్ ప్రజల తరఫున క్షమాపణలు చెబుతున్నాను. గల్ఫ్ దేశాలపై ఇక దాడులు జరగవు. ఇరాన్‌పై ఆ దేశాలు దాడి చేయకపోతే తాము కూడా ఎలాంటి క్షిపణులు ప్రయోగించకూడదని తాత్కాలిక నాయకత్వ మండలి నిర్ణయించింది" అని ఇరాన్ స్టేట్ టీవీలో ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పెజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ట్రిపుల్ టైటిల్ వేటలో..

అహ్మదాబాద్: టి20 ప్రపంచ కప్‌లో రెండుసార్లు (2007, 2024) విజేతగా నిలిచి ఇప్పుడు మూడో టైటిల్‌పై గురి పెట్టిన జట్టు ఒకవైపు...తొమ్మిది ప్రయత్నాల్లో ఒక్కసారి కూడా ట్రోఫీని అందుకోలేకపోయిన జట్టు మరోవైపు... ఒక టీమ్ టోర్నీ గెలిస్తే తొలిసారి 'ట్రిపుల్' సాధించిన జట్టు కావడంతో పాటు సొంతగడ్డపై నెగ్గిన తొలి టీమ్‌గా కొత్త చరిత్ర సృష్టిస్తుంది. మరో టీమ్ గెలిస్తే సుదీర్ఘ కాలంగా అందకుండా ఊరిస్తున్న వరల్డ్ కప్ కల నెరవేరుతుంది. ఇలాంటి అంచనాల మధ్య నరేంద్ర మోదీ స్టేడియంలో

## కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో 1000 లీటర్ల మజ్జిగ పంపిణీ

### కృష్ణ గోపాల్ సేవాసమితి సేవలు అభినందనీయం

### -- గుండగాని మధు గౌడ్, బండారు మనుదీప్





ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి ఎల్ బి నగర్ పనామా విజయవాడ హైవే పై కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో 1000 లీటర్ల మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ రియల్టర్స్ గుండ గాని మధు గౌడ్, భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మణిదీప్ మాట్లాడుతూ కృష్ణ గోపాల్ సేవా సమితి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం హర్షణీయమని అన్నారు సేవా సంస్థ అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ ని అభినందించారు . మజ్జిగ అద్భుతమైన ఆరోగ్య ,సౌందర్య ప్రయోజనాల గని అని అన్నారు. వేసవిలో పాదా చార్యులకు చల్లచల్లగా మజ్జిగ తాగడం వల్ల శరీరం చల్లబడుతుంది అధిక ఉష్ణం నుంచి ఉపశమనం లభిస్తుందని అన్నారు కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులను మరొక్కసారి అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి వేసవికాలంలో సంఘాలు యువజన సంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు

## బీబీనగర్ నుంచి యాదాద్రి రైల్వే స్టేషన్ వరకు ఎం ఎం టి ఎస్ రైల్ ట్రాక్ పనులు వేగవంతం

### పనులు వేగవంతం చేసి నగర ప్రజలకు ఎంఎంటిఎస్ సేవలు అందించాలి

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపమే ఎం ఎం టి ఎస్ ఆలస్యం - గుండగాని మధు గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి రైలు మార్గం సుగమం కానుంది ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ సదుపాయం అందుబాటులోకి రానుంది, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయి. రెండున్నర ఏళ్లలో ప్రాజెక్టును పూర్తి చేసి ఎంఎంటిఎస్ రైళ్లను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు, కేంద్ర, రాష్ట్ర సమన్వయ లోపంతో నిర్లక్ష్యం జరిగిన రైల్వే శాఖ సొంత నిధులతో రాయగిరి వరకు సుమారు 33 కిలోమీటర్ల నిర్మాణానికి 430 కోట్లకు పైగా ఖర్చుతో పనులు వేగవంతంగా నడుస్తున్నవి,



**ఎంఎంటీఎస్ పనులను పర్యవేక్షించిన --ప్రముఖ రియాల్టర్ గుండగాని మధు గౌడ్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో (ఎంఎంటీఎస్) ప్రాజెక్టు తీవ్రమైన జాప్యం నెలకొందని అన్నారు. తొమ్మిదేళ్లపాటు పెండింగ్ లో ఉంది చివరకు రైల్వే శాఖ స్వయంగా నిర్మించాలని నిర్ణయించడంతో భూసేకరణతో పాటు నిర్మాణ సంస్థ ఎంపిక తదితర పనుల్లో పురోగతి చోటు చేసుకుందని తెలిపారు.నగరవాసలు ఆర్టీసీ బస్సులు, సొంత వాహనాల్లోనే యాదగిరిగుట్టకు రాకపోకలు సాగిస్తున్నారు రైల్వే సదుపాయం అందుబాటులో లేకపోవడంతో నగరవాసులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సైతం రోడ్డు మార్గంలోనే వెళ్తున్నారు అప్పట్లో యాదాద్రి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగానే ఎంఎంటిఎస్ రెండో దశ పొడిగించాలని ప్రతిపాదించారు ఆలస్యమైనా పనులు మొదలు పెట్టడం సంతోషకరమని తెలిపారు ప్రముఖ రియాక్టర్, తెలంగాణ బీసీ యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండగాని మధు గౌడ్

## కొత్తగా ఆలోచించే వారి కోసం క్రియేటివ్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉండవని, అక్కడ డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీ వంటి భవిష్యత్ ఆధారిత రంగాలు కొలువుదీరుతాయని స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతిలో 'గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్'ను ఏర్పాటు 'చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో 'సాంకేతికత - సుపరిపాలన - భవిష్యత్తు' అనే అంశంపై చంద్రబాబు ప్రసంగించారు. 2016 నుంచి జరుగుతున్న ఈ సదస్సుకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ అరుదైన గౌరవం దక్కించుకున్న చంద్రబాబు, ఏపీని 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ డెస్టినేషన్'గా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఏఐ డేటా సెంటర్లతో పాటు, ఆరోగ్య రంగంలో డ్రోన్ అంబులెన్సులు వంటి విప్లవాత్మక మార్పులు ఏపీలో ఇప్పటికే రియాలిటీలోకి వచ్చాయని గుర్తుచేశారు. పెట్టుబడుల కోసం వచ్చే పారిశ్రామికవేత్తలకు ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు ఇస్తూ, ఏపీని వ్యాపార అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దామని వివరించారు. ప్రపంచ గమనంలో భారతీయుల పాత్ర, నాలెడ్జ్ ఎకానమీలో దేశం సాధించబోతున్న ప్రగతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఐటీ రంగం నుండి గ్రీన్ ఎనర్జీ వరకు, జనాభా విధానం నుండి ఏఐ (ూ×) వరకు భవిష్యత్ భారత్ ఎలా ఉండబోతోందో తన విజన్‌ను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ డిప్లొమాట్లు భారతీయులేనని చంద్రబాబు కొనియాడారు. ఎక్కడికి వెళ్లినా స్థానిక సంస్కృతులతో కలిసిపోవడంలో భారతీయులకు మించిన వారు లేరన్నారు. గతంలో మన నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు వెళ్లడం 'మేధో వలస'గా భావించేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వచ్చే రోజులు వచ్చాయని, త్వరలోనే 'రివర్స్ మైగ్రేషన్' (తిరుగు వలస) ప్రారంభమవుతుందని ఆయన జోస్యం చెప్పారు. నవ్యాంధ్రను డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భారత్ ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ సాధిస్తోందని, భవిష్యత్తులో దేశం విద్యుత్తును ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందని

## గణపతి కూడా లొంగిపోవాలి.. ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రైఫిళ్లు ఉన్నాయి. వీటితో పాటు 5,205 తూటాలు, 9ఎఎ పిస్టల్స్ , ఇతర పేలుడు పదార్థాలను కూడా వారు సమర్పించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక రీజినల్ కమిటీ సభ్యుడు, 10 మంది డివిజనల్ కమిటీ సభ్యులతో పాటు 46 మంది ఏరియా కమిటీ సభ్యులు, 70 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మావోయిస్టుల లొంగుబాటును సాదరంగా ఆహ్వానించారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుండా చర్చల ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. లొంగిపోయిన వారందరి ఆర్థిక , ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పూర్తి హామీ ఇస్తుందని, సొంత గ్రామాల్లో వారు స్థిరపడటానికి ఇళ్ల నిర్మాణంతో పాటు తగిన ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అజ్ఞాతంలో ఉన్న ఇతర మావోయిస్టులు, ముఖ్యంగా కీలక నేత గణపతి వంటి వారు కూడా బయటకు రావాలని, ఆయన ప్రాణాలకు , ఆరోగ్యానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని సీఎం ఒక బహిరంగ పిలుపునిచ్చారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచనల మేరకు ఆయుధాలతో లొంగిపోయే వారికి అత్యుత్తమ పునరావాసం కల్పిస్తామని, ప్రజాస్వామ్య పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించుకుందామని సీఎం స్పష్టం చేశారు.





## ఆవేర్ భగవతీపురంలో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 07 : మహేశ్వరం నియోజకవర్గంలోని ఆవేర్ భగవతీపురంలో ఉన్న ఆవేర్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ మాధవన్ జీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల నిర్వాహకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి, షాల్ కప్పి సత్కరించి బొకేలు అందజేశారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ యాజమాన్యం మరియు విద్యార్థులు, కందుకూరు మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, లక్ష్మీ నరసింహ రెడ్డి, సామ ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సామ మహేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ జాపాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళా దినోత్సవం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉచితంగా కుట్టు శిక్షణ ఇస్తున్న శిక్షణ కేంద్రం శిక్షకురాలు (మాస్టర్) రుద్ర భారతిని శాలువాతో సన్మానించారు. శిక్షణ పొందుతున్న మహిళలంతా కలిసి కేకు కోశారు. ఆటపాటలతో సందడి చేశారు.




## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 7 ... రాష్ట్రంలోని కార్మికులు, దళితులు మరియు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దళిత జన సమితి నాయకులు సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి వినతి పత్రం సమర్పించారు.దళిత జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ యాదగిరి, ప్రధాన కార్యదర్శి పిడిచెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ కార్మికుల విధానాన్ని నియంత్రించాలని కోరారు. ప్రతి కార్మికునికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారు. అదేవిధంగా దళిత విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దళిత పిల్లలు మరియు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, దళితులను అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకుడు కోనూరు కుమార్ గౌడ్, దళిత నాయకుడు సీహెచ్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జున మోడల్ స్కూల్ లో ఘనంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

ఎల్బీనగర్ 7 మార్చి:సాగర్ రోడ్డు హస్తినాపురం సెంట్రల్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్లో శనివారం నిర్వహించిన విద్యా విజ్ఞానిక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన జల, వాయు, సోలార్ థర్మల్ విద్యుత్ ఉత్పాదన కేంద్రాల నమూనాలు, సౌర మండలాలు, సూర్య, చంద్ర గ్రహణాలు, రోడ్డు రైల్వే ట్రాఫిక్ నియంత్రణ, త్రీడీ ప్రింటింగ్, రోబోటిక్స్ వంటి అంశాలు అందర్నీ ఎంతగానో అలరింప జేశాయి. నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మికొండ విఠల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుమ్మికొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల మానసిక వికాసానికి ఇలాంటి ప్రదర్శనలు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగ పడతాయని గుర్తు చేశారు. ప్రతి ఏడాది తమ అన్ని పాఠశాలలో విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి పాల్గొనేల ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యార్థులలో సైన్స్ సబ్జెక్టు పట్ల ఆసక్తి పెంచేందుకు తమ పాఠశాలలో కాగ్నోస్పెస్ సహకారంతో అత్యంత ఆధునికమైన సైన్సు ల్యాబ్ ను ఏర్పాటు చేసినట్లు విఠల్ రెడ్డి వెల్లడించారు. రోబోటిక్స్ లు ఒక పాఠ్యాంశంగా తమ పాఠశాల ప్రతి విద్యార్థికి బోధిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ ఈ కార్యక్రమంలో నాగర్జున విద్యాసంస్థల వైస్ చైర్పర్సన్ గుమ్మికొండ రజిని విఠల్ రెడ్డి, సి ఏ ఓ ఏ. శేషారావు, అకాడమిక్ డీన్ ఏస్. రాజశేఖర్, ఇన్చార్జీలు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఈదమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 07 : మహేశ్వరం నియోజకవర్గం, కందుకూరు మండలం, మీర్కాన్‌పేట గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ తల్లి శ్రీ మదాంత మహారాజు శిఖరం జీవధ్వజస్తంభం సింహవాహనం, బలిపీఠ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టాపన చేయబడిన విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కి పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, గ్రామ దేవత ఆలయాలను అభివృద్ధి చేసి విగ్రహ ప్రతిష్టాపన చేయడం ఎంతో పుణ్యకార్యమని తెలిపారు. ఈదమ్మ తల్లి కృపాకటాక్షంతో ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని చెప్పారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ ఆలూరి నరేష్,మాజీ సర్పంచ్ జ్యోతి శేఖర్ ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీలు సత్తయ్య, కాకి రాములు, రవి ముదిరాజ్, బొమ్మరాజు, రాములు, ఇరగదిండ్ల నరసింహ, వరికుప్పల నాగేష్, కంచల కవిత,వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు,కందుకూరు మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ ,లక్ష్మీనరసింహారెడ్డి , దామోదర్, సామ మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, జాపాల నరేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి పాఠశాలలో ఘనంగా ముందస్తు "మహిళా దినోత్సవ" వేడుకలు








వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 7

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు "అంతర్జాతీయ మహిళా దినోత్సవ" వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినులందరూ మహిళల ప్రత్యేకమైన పాటతో డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల మేనేజ్మెంట్ వారు మహిళ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి ప్రత్యేకమైన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈ రోజు మనం ఇక్కడ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడానికి సమావేశమయ్యాము. మార్చి 8న, ప్రపంచవ్యాప్తంగా మహిళలందరి అద్భుతమైన విజయాలను, వారి కృషిని, వారి త్యాగాలను గుర్తించడానికి ఈ రోజును జరుపుకుంటాము. సమాజంలో, కుటుంబంలో దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అమూల్యమైనది. పురాతన కాలం నుండి ఆధునిక కాలం వరకు, మహిళలు ధైర్యం, నిశ్చయంతో తమను తాము నిరూపించుకున్నారు. నాయకులుగా, శాస్త్రవేత్తలుగా, ఉపాధ్యాయులుగా, వైద్యులుగా, క్రీడాకారులుగా ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారు. మహిళలకు విద్యను, తగిన అవకాశాలను కల్పించడం అంటే దేశాభివృద్ధికి బాటలు వేయడమే. స్త్రీల పట్ల ఇంకా కొనసాగుతున్న అసమానత, వివక్షపై ఈ రోజు అందరికి అవగాహన కల్పించాలి. మహిళా సాధికారత అంటే వారికి నిర్ణయాధికారం ఇవ్వడం, వారి హక్కులను గౌరవించడం. "ప్రతి మహిళకూ, ప్రతి బాలికకూ హక్కులు, సమానత్వం, సాధికారత" అనేది ఈ ఏడాది ముఖ్యమైన సందేశం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషించిన మహిళలకు (తల్లులు, ఉపాధ్యాయులు, సోదరీమణులు) హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రతి ఒక్కరూ లింగ సమానత్వం కోసం నిలబడాలని, మహిళా శక్తిని గౌరవించాలని కోరుకుంటున్నాను."నారీ శక్తిని గౌరవిద్దాం – సమానత్వాన్ని సాధిద్దాం." అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, అప్సర్, వెంకటేష్, షారు, సంజన, రజిత, స్రవంతి, మంజుల, మమత, సాయి హర్ష, అనూష నిహారిక, కవిత తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞం హై స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 7జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో స్థానిక విజ్ఞం ఉన్నత పాఠశాలలో శనివారం రోజు ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినిలు సమాజంలో మహిళలు, ఆడపిల్లలు ఎదురుకుంటున్న సమస్యలు వివిధ రకాల వేషధారణలతో, నృత్యాలతో కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయికల్ మున్సిపల్ నూతన రెండవ కార్యవర్గం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ, మహిళా సాధికారతే లక్ష్యంగా ఉన్న మన దేశంలో మన రాయికల్ మున్సిపాలిటీ లో 12 కౌన్సిలర్ స్థానాల్లో 7 మంది మహిళలు ఉండడం నిజమైన మహిళా సాధికారత అని, ప్రతి మగవారి విజయం వెనుక మహిళ ఉంటుందనేది నా నిజజీవిత అనుభవమని, మహిళల గౌరవం, సమానత్వం, హక్కులను కాపాడటం మనందరి బాధ్యత అని, మహిళలు కుటుంబానికి, సమాజానికి పునాది. వారి ప్రేమ, త్యాగం, ధైర్యం, కృషి సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కటుకం రవి మాట్లాడుతూ తన చిన్నతనం నుండి ఎన్నో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఇప్పుడు ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని, తన ఒడిదుడుకుల జీవిత ప్రయాణం లో తన భాగస్వామి పాత్ర అనిర్వచనీయమని అన్నారు. వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మహిళ వార్డు కౌన్సిలర్ లు తోపారపు ప్రశాంతి, కూనారపు మానస భూమేష్,వేముల మౌనిక రాము,ఎలిగేటి లతిక అనిల్, బత్తిని మహేశ్వరి నాగరాజు మచ్చ గంగ లక్ష్మీలు పాల్గొని వారి జీవితాల్లో మహిళలు గా ఎదురుకున్న సమస్యలు, వాటిని అధిగమించే సూచనలు, విద్యార్థులు వారి జీవితాల్లో నిర్దేశించుకోవాల్సిన లక్ష్యాలను గురించి వివరించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య నిపుణురాలు డాక్టర్ శ్వేత చొల్లంకి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత పాఠశాలలోనే మీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాకారం కోసం ప్రయత్నం చేయాలన్నారు. చిన్న బెల్లాల్ సర్పంచ్ బొంతల లక్ష్మి భూమన్న పాల్గొని మహిళల యొక్క గొప్పతనం ఉదయం నుండి రాత్రి వరకు వారు పడే కష్టాలను గురించి వివరించారు.మున్సిపల్ కౌన్సిలర్ లను, మహిళా ఉపాధ్యాయులను,కర్మచారినుల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు భూక్య రాకేష్ నాయక్, పురె శ్రీధర్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సఫాయి సిబ్బందికి భద్రతా పరికరాల పంపిణీ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సిలికాన్ ల్యాబ్స్ సిఎస్ఆర్ నిధులతో, సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సహకారంతో అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 100కి పైగా మహిళా సఫాయి సిబ్బందికి భద్రతా పరికరాలను పంపిణీ చేశారు.నగర శుభ్రతలో మహిళా పారిశుద్ధ్య కార్మికుల సేవలను గౌరవిస్తూ, వారి భద్రత మరియు నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల భద్రత, గౌరవం మరియు నైపుణ్యాల అభివృద్ధికి పెట్టుబడి పెట్టడం ద్వారా కుటుంబాలు, సమాజాలు మరియు నగర అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా 100 మందికి పైగా మహిళా సఫాయి సిబ్బందికి భద్రతా బూట్లు అందజేశారు. అలాగే చెత్తను సురక్షితంగా సేకరించడం, వ్యర్థాలను సరైన విధంగా నిర్వహించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. దీని ద్వారా పనిలో జరిగే ప్రమాదాలను తగ్గించి రోజువారీ భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నర్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి, నర్సింగి సర్కిల్ మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా. కె.ఎస్. రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సమాజం కోసం కష్టపడుతున్న మహిళా సఫాయి మిత్రుల సంక్షేమాన్ని మెరుగుపరచడంలో ఇలాంటి సహకార కార్యక్రమాలు ఎంతో కీలకమని తెలిపారు.అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ హెడ్ ప్రాజెక్ట్స్ జోసెఫ్ మాట్లాడుతూ, మహిళా సఫాయి మిత్రులు పారిశుద్ధ్య వ్యవస్థకు బలమైన ఆధారం అని అన్నారు. వారి ఆరోగ్యం, భద్రత అవసరాలు చాలా సార్లు గుర్తింపు పొందవని, ఈ కార్యక్రమం ద్వారా వారికి అవసరమైన భద్రతా పరికరాలు అందించడంతో పాటు చెత్తను సురక్షితంగా నిర్వహించే విధానాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం "సఫాయి మిత్ర సార్థక్" అనే విస్తృత కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడింది. సిలికాన్ ల్యాబ్స్ సిఎస్ఆర్ మద్దతుతో అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రత మరియు గౌరవాన్ని మెరుగుపరచడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో స్థిరమైన వ్యర్థ నిర్వహణ విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమగ్రత మరియు స్థిరమైన వ్యర్థ నిర్వహణ వ్యవస్థలను ప్రోత్సహించే లాభాపేక్షలేని సంస్థగా అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ వ్యర్థ కార్మికులను శక్తివంతం చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## మల్టీ పర్పస్ వర్కర్ రద్దు చేయాలి, జీవో నెంబర్ 51 సవరించాలని వినతి




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 7

మల్టీ పర్పస్ వర్కర్ రద్దు చేయాలని జీవో నెంబర్ 51 సవరించాలని ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేయాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరుతూ జగిత్యాల జిల్లా సారంగాపూర్ పట్టణం ఎంపీడీఓ అండ్ ఎంపీవో కి వినతి పత్రం అందించడం జరిగింది. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా, మల్టీ పర్పస్ రద్దు చేయాలని జీవో నెంబర్ 51 సవరించాలని 2011 జనాభా ప్రాతిపాదికన కాకుండా ఆన్ లైన్లో పేర్లు లేని వారి పేర్లను ఇప్పటికే స్థానికంగా పనిచేస్తున్న వారియొక్క పేర్లు కూడా నమోదు చేసి వారికి కూడా వేతనాలు ఇవ్వాలని ఇప్పటి వరకు 2025 నవంబర్ వరకు పెండింగ్ వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం టీజీ , బిపిఏఏఎస్ ద్వారా ఇచ్చింది మళ్ళీ గత ప్రభుత్వం మాదిరిగానే పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు లేదా జనరల్ ఫండ్ నుండి వేతనాలు ఇవ్వాలని 2026 మార్చి రెండున సర్క్యూల్ జారీచేసింది కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ జీవో సర్క్యులర్ ఉపఃసంహరించుకోవాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి 2024 నవంబర్ లో ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే 2025 జనవరి నుండి ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సమక్షంలో, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ రాష్ట్రములోని అన్ని జిల్లాల పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశం ఏర్పాటు ఇది తక్షణమే అమలు చేయుటకు కార్మికుల బ్యాంక్ ఖాతాలు ఆధార్ కార్డులు పాన్ కార్డులు సమాచారం తీసుకోండంటూ ముఖ్యమంత్రి అదేశాలు ఇచ్చారు. కావున తక్షణమే ముఖ్యమంత్రి వర్యులు ఈ 2026 -- 2027 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 2023 ఎన్నికలలో ఇచ్చిన హామీల మ్యాన్ పేస్టు అమలు చేయాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయుటకు వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసవేతనం రూ.26000/- వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, పాత పద్ధతిలోనే కేటగిరీల ను కొనసాగించుటకు ఇన్స్యూరెన్స్ భీమా కల్పించాలని కోరుతూ, అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరుతూ, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరుతూ శనివారం రోజు మండల పరిషత్ అధికారి అండ్ మండల పంచాయతీ అధికారి సారంగాపూర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమములో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల, జిల్లా గౌరవ అధ్యక్షులు అండ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి మల్లేశం, మండల అధ్యక్షులు ఎవుసము కొండయ్య , ఉపాధ్యక్షురాలు ఉప్పులపు పోసాని , కోశాధికారి బెక్కము లక్ష్మీరాజము , నిర్మల , గంగమ్మ , పోషమ్మా , లక్ష్మీ , చిల్ముల లచ్చన్న , చిట్యాల రాజన్న కార్మికులు పాల్గొన్నారు.

## చెర్ల కొండాపూర్ లో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి 7

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి రాథోత్సవం శనివారం రోజు మధ్యాహ్నం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని రథంపై చేర్చి గుడి చుట్టూ తింపడం జరిగింది. ఇట్టి రథోత్సవ జాతరకు రాయికల్, జగిత్యాల, కోరుట్ల, మల్లాపూర్, మేడిపల్లి మండలాల నుండి ప్రజలు వచ్చి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరను తిలకించారు... ఇట్టి కార్యక్రమంలో ఆలయ పూజారి దేవుని నారాయణ, సర్పంచ్ దేవుని రవి, ఉప సర్పంచ్ ఆర్మూర్ లక్ష్మీనారాయణ, చుక్కపొట్ల లక్ష్మీనర్సు, ఇందూరి శిరీష, రాకేష్, అల్లకొండ సుదర్శన్, ఆకుల లక్ష్మీనారాయణ, ఆర్మూర్ లక్ష్మీనారాయణ, గోపి రాజారెడ్డి, పిప్పోజి మహేందర్ బాబు, మాజీ సర్పంచ్ ఆకుల లక్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లాలాగూడలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



సికింద్రాబాద్, వార్త మిర్రర్మార్చి 7: లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించిన సంఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారండ తుకారాం గేట్ సమీపంలోని అడ్డగుట్ట రైల్వే క్రాసింగ్ పక్కన ఓ వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు సమాచారమివ్వడంతో లాలాగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి పరిసర ప్రాంతాల్లో ఆరా తీశారు.అయితే మృతుడి గురించి ఎటువంటి వివరాలు తెలియరాలేదు. మృతుడి వయస్సు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. ప్రాథమికంగా ఫిట్స్ కారణంగా మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు లాలాగూడ పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని పోలీసులు కోరారు.



## పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 7 జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులకు బోర్డ్ ఎగ్జామ్స్ లో మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని కోరుకుంటూ రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో తమ వంతు సహాయంగా 10వ తరగతి విద్యార్థులకు అవసరమయ్యే పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, రైడర్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం..


## ఆ ఛార్జీలు తగ్గించాలని సూచనలు జారీ!

పశ్చిమాసియా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారత ఎగుమతులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. షిప్మెంట్లు నిలిచిపోవడంతో ఎగుమతిదారులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితిని పరిష్కరించేందుకు కేంద్రం దేశంలోని ప్రధాన పోర్టులకు కీలక సూచనలు జారీ చేసింది. నిలిచిపోయిన సరుకుపై విధించే రుసుములను తగ్గించాలని లేదా పూర్తిగా మాఫీ చేయాలని కోరింది.పశ్చిమాసియాలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం ఇప్పుడు భారత ఎగుమతులపై కూడా పడుతోంది. ఆ ప్రాంతానికి వెళ్లాల్సిన అనేక కార్గో షిప్మెంట్లు నిలిచిపోవడంతో ఎగుమతిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రధాన ఓడరేవులకు కీలక సూచనలు జారీ చేసింది. దేశంలోని 12 ప్రధాన పోర్టులను నిలిచిపోయిన షిప్మెంట్లపై విధించే కొన్ని రుసుములను తగ్గించడం లేదా పూర్తిగా మాఫీ చేయడం గురించి ఆలోచించాలని కోరింది.నివేదికల ప్రకారం.. నిల్వ అద్దె, రీఫర్ ప్లగ్గింగ్ ఫీజులు (కోల్డ్ కంటైనర్ ఛార్జీలు), షిప్ మార్పిడి ఖర్చులు వంటి రుసుములను తగ్గించడం లేదా మాఫీ చేయాలని పోర్టు అధికారులకు సూచించారు. పరిశ్రమ ప్రతినిధులతో జరిగిన వర్చువల్ సమావేశం తర్వాత షిప్పింగ్ కార్యదర్శి విజయ్ కుమార్ ప్రస్తుత సంక్షోభ సమయంలో పోర్టులు అదనపు రుసుములు విధించకూడదని తెలిపారు. పశ్చిమాసియా దేశాలకు వెళ్లాల్సిన సరుకును తాత్కాలికంగా ట్రాన్స్షిప్మెంట్ సరుకుగా పోర్టుల్లో నిల్వ ఉంచేందుకు అనుమతించాలని కూడా సూచించారు. అవసరమైతే అదనపు నిల్వ స్థలాన్ని కూడా అందించాలని పోర్టులకు ఆదేశించారుఇంకా పోర్టుల్లో ఇప్పటికే ఉన్న ఎగుమతి సరుకును అవసరమైతే కస్టమ్స్ అధికారులతో సమన్వయం చేసుకుని దేశీయ మార్కెట్కు తిరిగి పంపే అవకాశం కూడా పరిశీలిస్తున్నారు. ప్రభుత్వం పోర్టు అధికారులకు మరో ముఖ్య సూచన చేసింది. పాడైపోయే ఆహార పదార్థాలు లేదా ఇతర సరుకులు చెడిపోకుండా వాటి నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది. అలాగే ఓడలకు అవసరమైన ఇంధనం సరఫరా అయ్యేలా బంకరింగ్ సామర్థ్యాన్ని పెంచాలని కూడా సూచించింది. షిప్పింగ్ కంపెనీలు, ఎగుమతిదారులు రాబోయే రెండు నుంచి మూడు వారాల్లో పోర్టుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కంటైనర్లు, సరుకు రవాణా చేసే ఓడల కొరత కూడా ఏర్పడవచ్చని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సమస్యను తగ్గించేందుకు విదేశీ జెండాలు కలిగిన మరిన్ని ఓడలను దేశీయ సరుకును తీసుకెళ్లడానికి అనుమతించాలని కూడా సమావేశంలో సిఫార్సు చేశారు.

# దేవరకొండలో కెటిఎస్ ఆవిష్కార్ రోబో ఫెస్ట్-2026

### విద్యార్థులకు రోబోటిక్స్,సైన్స్ నాలెడ్జ్ అవగాహన





దేవరకొండ మార్చి 07 వార్త మిర్రర్:: దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు శనివారం నాడు రోబోటిక్స్,సైన్స్ నాలెడ్జ్ అవగాహన ఈవెంట్ "కెటిఎస్ ఆవిష్కార్ రోబో ఫెస్ట్-2026" కార్యక్రమాన్నిఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేసిన డిఎస్పి శ్రీనివాసరావు సిఐ వెంకట్ రెడ్డి గౌరవ అతిథిగా విచ్చేసిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రఘువీరా చారిరోబోటిక్స్ వ్యవహార కర్త శర్మ జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.ఎస్.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ "నేడు అత్యంత అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో ఒకటిగా ఉన్న రోబోటిక్స్ పిల్లలు తమ జీవితంలో ప్రారంభ దశలోనే నేర్చుకున్నట్లయితే వారికి ప్రయోజనం చేకూరుతుందని, రోబోటిక్స్ వల్ల పిల్లల్లో ఊహ, ఏకాగ్రత, శ్రద్ధ మరియు పరిశీలన నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు.సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ "ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందిందని,స్కిల్ డెవలప్మెంట్ సామర్థ్యం ఉన్నవారే ఉపాధి పొందుతున్నారని, టెక్నాలజీ ఉపయోగించుకొని యువత నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి ప్రిన్సిపల్ నవీన్ గౌడ్ , వైస్ ప్రిన్సిపల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందంవిద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## వాసవి వనిత క్లబ్ గ్రేటర్ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం





దేవరకొండ మార్చి 07 వార్త మిర్రర్:::వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు శ్రీ వాసవి కళ్యాణమండపం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలలో వివిధ హోదాలను వివిధ శాఖలను పనిచేస్తున్న మహిళలను వాసవి వనిత క్లబ్ వీరిని గుర్తించి ఘనంగా శాల్వాతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా మెమొంటో అందజేశారు. జడ్పీహెచ్ఎస్ బాలికాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెబాక టీచర్ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర గురించి కొనియాడారు అదేవిధంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మరియు ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ చైర్మన్ పందిరి జ్యోతి వెంకన్న మాట్లాడుతూ ప్రపంచంలో మహిళల పాత్ర గురించి ఇందిరాగాంధీ ఝాన్సీ లక్ష్మీబాయి తదితరులు గురించి వివరిస్తూ మహిళల పాత్ర ఏ విధంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. వెటర్నరీ డాక్టర్ శ్రీమతి ధనలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి కొనియాడారు ఈ కార్యక్రమంలో 104 ఏ గవర్నర్ వీరలి సతీష్ సెక్రటరీ నూనె కిషోర్ వాయిస్ గవర్నర్ తాళ్లపల్లి రాము వీరయ్య డిస్ట్రిక్ట్ జాయింట్ ట్రెజరర్ నీల సంజీవ్ కుమార్ డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ఆలంపల్లి పద్మ ఐపిసి బెల్దే మాధవి రవీందర్ వాసవి వనిత క్లబ్ కార్యదర్శి బెజవాడ మల్లేశ్వరి కోశాధికారి ఆలంపల్లి శిరీష సన్మాన గ్రహీతలు పి.హెచ్వో ప్రేమలత 14 వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి పదో వార్డు కౌన్సిలర్ గుద్దటి మాధవి సత్యం వాసవి మహిళా మండలి గౌరవ అధ్యక్షులు గుడుగుంట్ల హేమలత వామ్ రాష్ట్ర నాయకులు చిదేళ్ల శ్రీదేవి మహాలక్ష్మి కళ్యాణి టీచర్ రేణుక టీచర్ గోవింద్ శైలజ లెక్చరర్ నామ పద్మ లెక్చరర్ వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ ట్రెజరర్ ఆలంపల్లి పద్మ పానుగంటి చంద్రకళ కొండమల్లేపల్లి వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు సముద్రాల స్వప్న ఆలంపల్లి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డా. టి. వెంకట రామారావుకు కాళేశ్వరం త్రివేణి సంగమంలో అస్థి నిమజ్జనం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 7...

కుటుంబ సభ్యుల గాఢమైన దుఃఖం మధ్య ప్రముఖ వైద్యులు డా. టి. వెంకట రామారావు పవిత్ర అస్థికలను కాళేశ్వరం త్రివేణి సంగమంలోని పవిత్ర జలాల్లో నిమజ్జనం చేసి చివరి సంస్కారాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు కలిసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. అనేక మందికి తన దయ, జ్ఞానం, గౌరవప్రదమైన జీవన విధానంతో స్ఫూర్తినిచ్చిన డా. టి. వెంకట రామారావు జీవితానికి ఇది కుటుంబ సభ్యుల తరపున సమర్పించిన అంతిమ నివాళిగా నిలిచింది. ఈ పవిత్ర కర్మను డా. జితేందర్ రావు తనుగుల భక్తి భావంతో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డా. టి.ఆర్.కె. రావు, పురుషోత్తం, సదాశివ రావు, వి. శరత్ కుమార్, రమణ, ధినేష్, ప్రణీత్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొని ఆయనకు నివాళు లర్పించారు.త్రివేణి సంగమంలోని పవిత్ర జలాల్లో అస్థికలను నిమజ్జనం చేసిన ఆ క్షణం భావోద్వేగభరితంగా మారింది. ఆయన సౌమ్య స్వభావం, మార్గనిర్దేశం చేసిన మాటలు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులపై చూపిన ప్రేమను అందరూ స్మరించుకున్నారు.

డా. టి. వెంకట రామారావు శరీరంగా మన మధ్య లేకపోయినా ఆయన విలువలు, ఉపదేశాలు, జ్ఞాపకాలు ఎప్పటికీ అందరి హృదయాల్లో నిలిచిపోతాయని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాశ్వత శాంతి కలగాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులు కన్నీటి నివాళులు అర్పించారు.

## విద్యార్థి ఉద్యమ నాయకుడు తీగల శివకుమార్‌కు పీహెచ్‌డీ పట్టా





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 7 : మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన తీగల యాదగిరి ఎల్లమ్మ దంపతుల కుమారుడు, విద్యార్థి ఉద్యమ నాయకుడు తీగల శివకుమార్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసింది.ఉస్మానియా విశ్వవిద్యాలయం జియాలజీ విభాగంలో "పొదిలి గ్రానైట్ యొక్క జియాలజీ మరియు జియోకెమిస్ట్రీ ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై ఆయన పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధనను అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ (ఏఎండీ) సైంటిఫిక్ ఆఫీసర్ జి. నాగేంద్ర బాబు మరియు ప్రొఫెసర్ జి. ప్రభాకర్ పర్యవేక్షణలో నిర్వహించారు.శివకుమార్ సమర్పించిన థీసిస్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షా శాఖ అధికారులు పరిశీలించి ఆయనకు డాక్టరేట్ పట్టా ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించారు. కృషి, పట్టుదల ఉంటే పేదరికం ఉన్నత విద్యకు ఎటువంటి అడ్డంకి కాదనే సత్యాన్ని తీగల శివకుమార్ నిరూపించారని ఈ సందర్భంగా ఏఎండీ సైంటిఫిక్ ఆఫీసర్ జి. నాగేంద్ర బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జియాలజీ విభాగం హెచ్ఓడి ఐ. పాండురంగారెడ్డి, బీవోఎస్ జి. ప్రభాకర్, ప్రొఫెసర్ కె. శ్రీను తదితరులు పాల్గొని తీగల శివకుమార్‌ను అభినందించారు.